

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 24-11-2025 పేజీలు : 8

# ప్రభుత్వంపై ఆడబిడ్డల ఆశీర్వాదం ఉండాలి

- నాణ్యమైన సిరిసిల్ల చీరలను పంపిణీ
- మహిళల ఐక్యతకు ఈ చీరెలు ప్రతిక
- అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు
- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**చిగురుమామిడి నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ ప్రభుత్వంపై ఎల్లప్పుడూ మహిళల ఆశీర్వాదం ఉండాలని,18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు మహిళ ఉన్నతి-తెలంగాణ ప్రగతి పథకం ద్వారా నాణ్యమైన సిరిసిల్ల చీరలను ఇందిరా మహిళ శక్తి చీరెలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తుందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి గార్డెన్స్ లో ఆదివారం మహిళా ఉన్నతి,తెలంగాణ ప్రగతి ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి  ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మహిళలకు బొట్టు పెట్టి సారె (చీరలు)ను అందించారు.అనంతరం 9మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను,చీరెలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వకడే,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు.

మిగతా 5లో...



# నగరంలో నల్లాల సర్వే

**కరీంనగర్ బ్యూరో, నవంబరు 23**
నగరంలో నల్లాల కనెక్షన్ల సర్వే కలకలం రేపుతోంది. అక్రమ నల్లాల క్రమబద్ధీకరణకు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంటింటి సర్వే జరుపాలని, పాసుబుక్‌లు లేని వారికి నోటీసులు జారీ చేసి సరైన పత్రాలను సమర్పించకుంటే సక్రమం చేసుకునేందుకు ఫీజులు వసూలు చేయాలని ఆదేశించారు. ఎన్ని ఇంచులకు డిపాజిట్ చెల్లించారు...ఎన్ని ఇంచుల కనెక్షన్‌తో నీటిని పొందుతున్నారనే వాటిని కూడా పరిశీలించాలన్నారు. దీంతో నగరపాలక సంస్థ అధికారులు ఇంటింటికి వెళ్ళి నల్లా సర్వే ప్రారంభించారు. గతంలో నల్లా కనెక్షన్ కోసం చెల్లించే డిపాజిట్‌తోపాటు నెలసరి బిల్లులనుకూడా ఆఫ్‌లైన్‌లోనే చెల్లించి పాసుబుక్కులో రాయడం, రశీదులు తీసుకోవడం జరుగుతుండేది.

ప్రస్తుతం ఆఫ్‌లైన్ విధానాన్ని పూర్తిగా తొలగించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి కనెక్షన్లు ఇస్తున్నారు. నెలవారీ బిల్లులను కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించాలని సూచిస్తున్నారు. గతంలో చాలా మంది పాసుబుక్‌లోని ట్యాప్ నంబర్ ప్రకారం నెలసరి బిల్లులను చెల్లించినా వారి పేర్లు, ఆ ట్యాప్ నంబర్ ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. దీంతో వారిని ఆన్‌లైన్ చేసుకోవాలని సూచిస్తుండడంతో ఇప్పటి వరకు నెల వారీ బిల్లులు చెల్లించామని చెప్పినా బకాయిలను చెల్లించాలంటూ నోటీసులు జారీ చేస్తున్నారు. 25లోపు ప్లాట్లు ఉన్న అపార్టుమెంట్లకు గతంలో 1,75,000 రూపాయలను డిపాజిట్‌గా తీసుకొని కమర్షియల్‌గా ముప్పావు ఇంచు నల్లాపైపులైన్‌తో కనెక్షన్ ఇచ్చే వారు. మొత్తం అపార్టుమెంట్లలో ఎన్ని ప్లాట్లు ఉన్నా నెలకు 750 నుంచి 900 రూపాయల వరకు బిల్లులను తీసుకున్నారు. అలాంటి వారందరికి ఇప్పుడు నోటీసులు జారీచేశారు.



# అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**
అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం వేములవాడ పట్టణంలోని ఇస్లాం నగర్ కు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

మిగతా 6లో...

# సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ



జగిత్యాల టౌన్, నవంబర్23,(ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణములో ని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 నవంబర్ 23 ఆదివారం (భానువాసరే మార్గశిర మాసం శుక్ల పక్షం తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్య భగవానుని విశిష్టత ను ఆలయ అర్చకులు నరేష్ వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు.ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము ఆయుష్మానుభవం, విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. మూల నక్షత్ర పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ల రాజన్న,వోడ్నాల శ్రీనివాస్,ఎల్లమెల్లి ,బాలే వెంకటేశ్వర్లు,మదన్, మురళి లక్ష్మి, నారయణ, రాజశేఖర్ సౌజన్య, గట్ల రాం ప్రసాద్,అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ భూమి చదును వడ్లు ఆరబోసిన రైతులకి నోటీసులు

**మల్లాపూర్ నవంబర్ 23,(ప్రజాజ్యోతి:**



మల్లాపూర్ మండల కేంద్రంలో వడ్లు,మక్కలు రోడ్లపై ఆరబెట్టడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక నాయకులు ప్రత్యామ్నాయ మార్గం చూపేందుకు ముందుకొచ్చారు.దుబ్బగట్టు పరిసరాల్లోని రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చదును చేయడంతో రైతులు అక్కడే వడ్లు ఆరబోసారు. అయితే ఈ విషయం ఫారెస్ట్ శాఖ దృష్టికి వెళ్లడంతో రిజర్వ్ ఫారెస్ట్ హద్దుల్లో ఎలాంటి సాగు పనులు,వడ్లు ఆరబెట్టే కార్యకలాపాలు చేయరాదన్న నిబంధనలు ఉల్లంఘించారన్న కారణంతో ముగ్గురు రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజులలోగా వడ్లను తొలగించాలని, లేదంటే తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది.ఈ పరిణామంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.చదును చేసిన ఫారెస్ట్ ప్రాంతంలో మిగతా రైతులు కూడా వడ్లు ఆరబెట్టుకోవాలా? లేక పూర్తిగా ఆపేయాలా? అన్న విషయంలో మండల నాయకులు ఏకాభిప్రాయానికి వస్తారో లేదో అనే విధానం తీసుకునే నిర్ణయం పై రైతుల ఆసక్తి నెలిచింది. ఈ విషయమై రైతులకు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలాన్ని ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు విఫలమైనట్లుగానే తెలుస్తుంది.నిర్వాహకుల నిర్లక్ష్యానికి ఆదివారం రైతులకి నోటీసులు వచ్చాయాని మండలంలో చర్చనీయాంశంగా మారింది

## పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన అధికారులు



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ – 23( ప్రజా జ్యోతి )

పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాస్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు.కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో పందుల వీరవిహారం

**ముస్తాబాద్,నవంబర్ 23**

( ప్రజా జ్యోతి): ముస్తాబాద్ మండలంలోని పలు వీధుల్లో పందుల బీభత్సం రోజురోజుకూ పెరుగుతోంది. పట్టణంలో అనేక ప్రాంతాల్లో పందులు వెలుగులోకి వస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతం, బస్‌స్టాండ్ పరిసరాలు, పాతవీధి దగ్గర పందుల సంచారం ఎక్కువగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పందుల వీరవిహారం కారణంగా చిన్నారులు, వృద్ధులు రహదారులపై నడిచేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. పందులు చెత్త కుప్పల వద్దే కాకుండా ఇళ్ల ముందు వరకూ చేరుతుండటం ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందుల దాడులకు గురై గాయపడిన ఘటనలు కూడా ఇంతకుముందు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు.పట్టణంలోని చెత్త నిర్వహణ సరిగా లేకపోవడం, వీధుల పరిశుభ్రత లోపించడం



సమస్యను మరింత తీవ్రం చేసిందని నివాసితులు మండిపడుతున్నారు.గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని పందులను పట్టించాలంటూ ప్రజలు కోరుతున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురాకపోతే భారీ ప్రమాదాలు సంభవించే అవకాశముందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## సత్య సాయి బాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల టౌన్, నవంబర్ 23,(ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలో శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత వర్ష వేడుకలు సత్యసాయి మందిరం జగిత్యాల లో పాల్గొని సత్య సాయి బాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సత్య సాయి సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యం లో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వీల్ చైర్స్,నిరుపేద విద్యార్థులకు సైకిల్ లను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ బోడ్ల జగదీష్ ,సత్య సాయి సేవా సమితి సభ్యులు సాయిరాం రాజు భాస్కర్ భూషణం నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల టౌన్,నవంబర్ 23,(ప్రజాజ్యోతి

జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆధ్వర్యం లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో ప్రారంభించి మహిళలకు చీరలను పంపిణీ చేసిన ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,డిఆర్డిఓ రఘువరన్ జిల్లా సమైక్య కార్యదర్శి అమనీ,జిల్లా అధికారులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమండపం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల టౌన్, నవంబర్ 23,(ప్రజాజ్యోతి

జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో కళ్యాణమండపం ఏసి కన్వెన్షన్ హాల్ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో పద్మనాయక సంక్షేమ సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,వెలమ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నూకపెల్లి సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్రం పూజలు



**జగిత్యాలఅర్బన్,నవంబర్23,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణము సమీపంలోని నూకపెల్లి అర్బన్ కాలనిలో గుట్ట పై కోలువై ఉన్న చదువుల తల్లి సరస్వతి దేవి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారికి ఉదయం 6 గం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు తదుపరి ఉదయం9 గం లకు హెూమం నిర్వహించారు ఉదయం 10 గం ల నుండి చిన్నపిల్లలకు అక్షరాబ్యాసాలు,అన్నప్రాసన, ముడుపుల కార్యక్రమంలను నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు మధ్యాహ్నం 12 గం లకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాలన్నీ ఆలయ అర్చకులు శ్రీ కేతిరాజు లక్ష్మీ నర్సింహారాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మన్నెగూడెంలో సిర్ఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డి ఆర్ డి ఓ రఘువరన్

**మేడిపల్లి నవంబర్ 23 ప్రజా జ్యోతి**





భీమారం మండలంలోని మన్నెగూడెం లో ఆదివారం సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మార్కెటింగ్ పుస్తకాలు , టాబ్ డేటా ఎంట్రీ ,ఫార్మర్ పేమెంట్ వివరాలు వెరిఫై చేశారు. కొనుగోలు వేగం పెంచి తొందరగా పూర్తి చేయాలని కమిటి సభ్యులకు తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ పీ ఎం ఏ ఆర్ శంకర్, సీసీలు రత్నాకర్,శ్రీనివాస్ ,విద్యాసాగర్, వి ఓ ఏ కమిటీ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షున్ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కొడిమ్యాల,నవంబర్ 23,(ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతడుపుల జలందర్, గోల్కొండ రాజు పాల్గొన్నారు.

## కొండాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం



**ముస్తాబాద్,నవంబర్ 23 ( ప్రజా జ్యోతి ):**
కొండాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లోభాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ చీరలను అందుకున్న మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, గత ప్రభుత్వ కాలంలో అందించిన చీరలు నాణ్యతలో లోపాలతో ఉండేవని, అయితే ప్రస్తుత ప్రభుత్వం మహిళల అవసరాలను అర్థం చేసుకొని మంచి నాణ్యతతో చీరలను పంపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు, ఎంసీ డైరెక్టర్ క్యారం రాజు, మాజీ సర్పంచ్ యారటి కరుణాకర్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బంధుగుల దేవరెడ్డి, వంగ మోహన్ రెడ్డి, యారటి భరత్, మైపాల్, భవిత తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఇరుగురాళ్ల రవీందర్ మృతి



**సుల్తానాబాద్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ మండలం రెబల్దేవ్‌పల్లి గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల రవీందర్(38) ఆర్థిక సమస్యలు ముదరడంతో ఆత్మహత్యకు దిగిన ఘటన గ్రామాన్ని విషాదంలో ముంచింది. కుటుంబాన్ని పోషించడానికి కూలి పనులు చేస్తూ వచ్చిన ఆదాయం సరిపోకపోవడం, అప్పులు పెరగడం, వాటి వల్ల మానసిక ఒత్తిడి అధికమవడంతో రవీందర్ తీవ్ర నిరాశకు గురైనట్లు బంధువులు తెలిపారు. ఈ నేపథ్యంలో నవంబర్ 11న పురుగుల మందు సేవించడంతో ఆయన పరిస్థితి విషమించింది. వెంటనే బంధువులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కొరకు కరీంనగర్‌లోని సాయి కృష్ణ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మూడు రోజులు చికిత్స పొందిన అనంతరం పరిస్థితి సంక్లిష్టంగా మారడంతో హైదరాబాదులోని నిమ్స్‌కు పంపి చికిత్స అందించారు. దాదాపు 12 రోజుల పాటు వైద్యపరమైన ప్రయత్నాలు జరిగినప్పటికీ, శనివారం రాత్రి రవీందర్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఇరుగురాళ్ల రవీందర్ మరణంతో భార్య, ఇద్దరు చిన్నారులు ఆర్థికంగా, భావోద్వేగంగా దారుణ స్థితిలో మిగిలారు. జీవనాధారాన్ని కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు, బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళా శక్తి చీరల పంపిణీ



**తంగళ్ళపల్లి నవంబర్ 23: (ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మహిళలు శక్తి స్వరూపులు, ఎన్ని సమస్యలు ఉన్నా వాటిని ఎదుర్కొంటు స్వయం సహాయక సంఘాల ద్వారా సంఘటితమై ప్రభుత్వ సహకారంతో వ్యాపార రంగంలో కూడా రానిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్ అన్నారు .ప్రజా ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు, సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొంపల్లి శ్యామ్ తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యుల అధ్వర్యంలో గడ్డం రచన, ఏళ్ల సుజాత, కూచన రేఖ, తుమ్మ పద్మ, వివో సామల లాస్య, మహిళా సంఘం అధ్యక్షురాలతో పాటు, మహిళా పొదుపు సంఘ సభ్యులు పాల్గొని ప్రజా ప్రభుత్వానికి పొదుపు సంఘాల మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## డిసిసి అధ్యక్షుడిగా మేడిపల్లి సత్యం నియామకం పట్ల సంబరాలు



**చొప్పదండి, నవంబర్ 23(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నియమితులైన సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే క్రమంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మేడిపల్లి సత్యంకు అవకాశం కల్పించారన్నారు. చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ పట్ల ఇష్టంతో అంచలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ జిల్లాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని, చొప్పదండి నియోజకవర్గంలో పార్టీని తిరుగులేని స్థాయిలో ఉంచడమే కాకుండా శాసనసభ్యుడిగా ఘన విజయం సాధించారన్నారు. మేడిపల్లి సత్యం నాయకత్వంలో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని, దమ్మున్న యువ నాయకుడిని జిల్లా బాస్ గా ఎంపిక చేసినందుకు అధిష్టానానికి మండల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుదుద్దెనపల్లి గ్రామంలో చీరల పంపిణీ



**మానకొండూర్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**
మానకొండూర్ మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ లో భాగంగా ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది ఓదెలు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆకుల నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి మొగిలి, గొడిశాల రాజయ్య, బీరం మల్లేశం, నరెడ్ల శ్రీను, బండెల మహేందర్, గోండ తిరుపతి, కనకం రాజయ్య, పొంద్రాల శ్రీను, కనకం ఎల్లయ్య, మద్ది చిరంజీవి, కిన్నెర శ్రీను, మేదరి తిరుపతి, గరిగంటి రమేష్, మొలుగూరి నగేష్, నాగపూరి తిరుమల, సి ఏ లు స్వర్ణలత, స్రవంతి, వివో చంద్రకళ,ఆకుల స్వప్న,మద్ది రజిత,మంద మమత, రధారపు రజిత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సదయ్య కుటుంబానికి ఎంపీ వంశీకృష్ణ 20వేలు ఆర్థిక సహాయం

**ధర్మారం నవంబర్23(ప్రజా జ్యోతి న్యూస్):**
మండలంలోని బుచ్చయపల్లి గ్రామానికి చెందిన ఆవుల సదయ్య పూరి గుడిసె గ్యాస్ లీకై మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయిన విషయం విధితమే.దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అండగా నిలిచారు.వారి దీన పరిస్థితిని అర్థం చేసుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ సదయ్య కుటుంబానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా ఆదివారం రోజున ధర్మారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ బుచ్చయ్యపల్లిలోని సదయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా సదయ్య కుటుంబ సభ్యులు ఎంపి గడ్డం వంశీకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొన్నవేని స్వామి,బొంగాని సత్యనారాయణ,నార లక్ష్మణ్, మేదే మహేందర్,కాల్వ పవన్, దుంపేటి సదానందం,గంప శ్రీధర్,పూసల సదానందం, ఆవుల రాజయ్య,పొడేటి అంజయ్య,కంచు హనుమంతు,వేల్పుల స్వామి, బండారి నర్సింగం పాల్గొన్నారు.



# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**మానేరు చెక్ డ్యామ్ ధ్వంసం విచారణ**

**మరమ్మత్తుల కోసం నిధులు కేటాయిస్తాం**

**మంత్రి ఉత్తమ్ దృష్టికి చెక్ డ్యామ్ సమస్య**

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, నవంబర్23( ప్రజాజ్యోతి):**
మానేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ని ధ్వంసం చేసిన వారు ఎంతటి వారైనా చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు..ఆదివారం జమ్మికుంట మండల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల పరిమిల సొసైటీ చెక్ డ్యాం నష్టం ప్రణవ్ స్వయంగా వెళ్లి పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెక్ డ్యామ్ ధ్వంసం చేయడం బాధాకరమని అన్నారు.ఈ ప్రాంత రైతులకు ఉపయోగంగా ఉండే చెక్ డ్యాం నిర్మాణం ఇలా నష్టం వాటిల్లడం పట్ల పూర్తి స్థాయి నివేదిక రాగానే బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,దాంట్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులతో మాట్లాడానని,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని వారు సానుకూలంగా స్పందించారని తక్షణమే మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తా అని తెలపడం జరిగిందని,ఈ విషయమై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో మాట్లాడమని,ఆయన కూడా సంఘటన స్థలాన్ని పరిశీలిస్తారని అన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు, బాంబ్ స్క్వాడ్,పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారని,రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు..

# వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**ధర్మారం,నవంబర్23(ప్రజా జ్యోతి న్యూస్):**
వాలీబాల్ టోర్నమెంట్ 2025-26 కు సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, నిర్వాహకులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాల స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు యువతను తీసుకెళ్లే దిశగా ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహణ ఎంతో ముఖ్యం అన్నారు.యువతలో క్రీడాస్ఫూర్తి,శారీరక బలం పెంపొందించడంలో వాలీబాల్ వంటి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి అన్ని విధాలా సహకరిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. మంత్రి వెంట పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఎంసీ చైర్మన్ రుప్ల నాయక్,డైరెక్టర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), నవంబర్ 23:**



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సత్య సాయి బాబా చిత్రపటానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు పూలమాలవేసి వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి సురేష్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ జిల్లా సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

**జమ్మికుంట,నవంబర్23( ప్రజాజ్యోతి):**



సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు మేనేజర్ జి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ తల్లిపై ప్రేమ, మాతృభూమిపై ప్రేమ ఉంటే ఆ వ్యక్తి సేవలు విశ్వవ్యాప్తం అవుతాయని అనడానికి సత్యసాయి సేవలే నిదర్శనమని, ఆయన చేసిన సేవలను రాజిరెడ్డి కొనియాడారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సదానందం, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## దేవంపల్లి గ్రామంలో చీరలు పంపిణీ

**మానకొండూర్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**



మానకొండూర్ మండలం లోని దేవంపల్లి గ్రామంలో ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ సర్పంచ్ గాడిచర్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వరహాల చారి, మాజీ సింగిల్ విండో చైర్మన్ జి డి శ్యాంసుందర్ లు గ్రామంలోని మహిళలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రేణికుంట రాకేష్, సీఏ పోలు రమ, వివో లు సిద్దివీరి రమ, కలవేని స్రవంతి, వరహాల లిఖిత, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి భగవాన్ శతజయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో భగవాన్ శ్రీ సత్యసాయి జన్మదిన వేడుకలు ఆదివారం రోజున సత్యసాయి మందిరంలో భక్తమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు ఓంకారం ,జ్యోతి జ్ఞానం, సుప్రభాతం సేవలు స్వామివారికి నిర్వహించారు. సత్యసాయి భక్త మండలి సభ్యుల చేత నగర సంకీర్తన చేశారు 8 గంటల 30 నిమిషాలకు అనంతరం 10 గంటల భగవాన్ సత్యసాయి వ్రతాలు నిర్వహించారు భోజన వితరణ అనంతరం సాయంత్రం 6 గంటలకు గ్రామ భక్తుల చేత వేదం నిర్వహించారు. ఆరు గంటల 30 నిమిషాలకు శ్రీ సాయి భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు దాదాపు 300 మంది భక్తులచే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**చొప్పదండి, నవంబర్ 23(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం స్వేరోస్ నెట్వర్క్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్విట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి కల్లేపల్లి అరవింద్ మాట్లాడుతూ స్వేరోస్ నెట్వర్క్ కు రూపకల్పన చేసిన ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని ప్రతిజ్ఞ దివస్ గా పిలుచుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏవైఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కనకం శ్రీనివాస్, మాచర్ల రోహిత్ ,కల్లేపల్లి రిషి ,ఆది, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జఫర్ గడ్ మండలంలోని గ్రామాల వారీగా సర్పంచ్ రిజర్వేషన్

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 23**

ఎస్సీ జనరల్ 1. తిమ్మాపూర్, 2. రఘునాథపల్లి 3. ఓబులాపూర్ ఎస్సీ ఉమెన్ 1. కొనయిచలం 2. సాగరం
ఎస్టీ జనరల్ 1. దుర్గ నాయక్ తండ 2. లక్ష్మీ నాయక్ తండ
ఎస్టి ఉమెన్ 1. అల్వార్ బండ తండా 2. రేగడి తండ
బీసీ జనరల్ 1. షాపల్లి 2. జాఫర్గడ్
బీసీ ఉమెన్ 1. హిమ్మత్ నగర్
జనరల్ మహిళ 1. కూనూరు 2. తీగారం 3. తిమ్మంపేట 4. తమ్మడపల్లి జనరల్ 1. మగ్దూం తండా 2. తిడుగు 3. తమ్మడపల్లి 4. సూరారం 5. ఉప్పుగల్లు

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీ టిప్పర్ పట్టివేత



**నర్సంపేట/ఖానాపురంబీ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)** ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో అక్రమంగా మట్టి తరిలిస్తున్న జేసీబీ టిప్పర్ ను బీటు ఆఫిసర్ వెంకన్న పట్టుకున్నట్లు నర్సంపేట ఫారెస్ట్ రెంజర్ రవికిరణ్ తెలిపారు. అయన కథనం ప్రకారం...వరంగల్ జిల్లా ఖానాపురం మండలం వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిదధిలోని రేవతండా శివారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో శనివారం అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు బీటు ఆఫిసర్ సిబ్బంది వెళ్ళగా సంఘటన స్థలంలో మట్టి తోడుతున్న జేసిబీ ,టిప్పర్ కనిపించడంతో వాహానాలను స్వాధీనపర్చుకుని నర్సంపేట అటవీశాఖ కార్యాలయానికి తరలించడం జరిగిందన్నారు. అట్టి వాహానాలను సీజ్ విచారణ చేపట్టినట్లు రేంజర్ వివరించారు.

# ప్రభుత్వంపై ఆడబిడ్డల ఆశీర్వాదం ఉండాలి

**నాణ్యమైన సిరిసిల్ల చీరలను పంపిణీ**

**మహిళల ఐక్యతకు ఈ చీరెలు ప్రతిక**

**అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు**

**ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**





**చిగురుమామిడి నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వంపై ఎల్లప్పుడూ మహిళల ఆశీర్వాదం ఉండాలని,18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు మహిళ ఉన్నతి-తెలంగాణ ప్రగతి పథకం ద్వారా నాణ్యమైన సిరిసిల్ల చీరలను ఇందిరా మహిళ శక్తి చీరెలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తుందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి గార్డెన్స్ లో ఆదివారం మహిళా ఉన్నతి,తెలంగాణ ప్రగతి ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మహిళలకు బొట్టు పెట్టీ సారే (చీరలు)ను అందించారు.అనంతరం 9మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను,చీరెలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వకడే,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని 18సంవత్సరాలపైన ఉన్న మహిళలందరికీ సారే పెట్టాలని సిరిసిల్లలో తయారైన నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇంటింటికి వెళ్ళి మహిళా సంఘాల నాయకులు బొట్టు పెట్టీ ఈ చీర పెట్టాలని మంత్రి చెప్పారు.మహిళలందరూ ఐక్యంగా ముందుకు వెళ్ళాలని,ప్రభుత్వంపై మీఆశీర్వాదం ఉండాలన్నారు.గత 10సంవత్సరాలుగా మహిళలకు వడ్డీలేని రుణాలు లేవని,కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు సున్నా వడ్డీ రుణాలను అందిస్తున్నామన్నారు.మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు,పెట్రోల్ బంకులు,బస్సులు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళల సమస్యలను పరిష్కరిస్తున్నామని,రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు మీ ద్వారానే కల్పిస్తున్నామని,ఆడబిడ్డల ఆశీర్వాదం ఉండాలని కోరారు.ఈ మధ్య ఇంటింటికి సర్వే చేశామని,అందులో ఉన్నత స్థానాలు వెళ్లడానికి కారణాలు ఏంటి అని పరిశీలిస్తే డబ్బు ,కులం,మతం ఇవేమి కాదని,ఎవరైతే గొప్పగా చదువుకున్నారో ఆ కుటుంబాలు ఉన్నత స్థానాలకు వెళ్ళాయన్నారు.చదువుకుంటేనే అవకాశాలు వస్తాయని,అప్పుడే కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థానాలకు వెళ్ళాయన్నారు.ఈ చీరలు కట్టుకోవడం ద్వారా ఒక బలం ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నా అని,నియోజకవర్గంకి 35వందల ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని, ఆ ఇల్లు చివరి దశలో ఉన్నాయన్నారు.ఇంకా కట్టుకొని వారు కట్టుకోవాలని,తరువాత మరో 35వందల ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని మంత్రి పేర్కొన్నారు.మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్లు ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ పంపిణీ చేస్తున్నామన్నారు.ఇందిరమ్మ చీరలు ప్రతి ఇంటికి వెళ్ళి బొట్టు పెట్టీ ఈ చీరలు పంపిణీ చేయాలన్నారు.స్థలం ఉన్నవారికి మహిళా సంఘాలకు భవనాలు ఇవ్వడానికి నిధులు కేటాయిస్తామన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,మీ పిల్లలను ఉన్నతంగా చదువులు చదివించాలని కోరారు.మహిళలు ఐక్యంగా ఉన్నప్పుడే విజయాలు సాధ్యం అవుతాయని,ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా మహిళలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, తాహాశీల్దార్ మద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్,ఐకెపి ఏపిఎం శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు గందె రజిత,ఐకెపి సీసీలు దెంచనోజు సత్యనారాయణ, మహిళలు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టేకుమట్ల మండలంలోని సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీ లకు మొండిచేయి

**బీసీ జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణగౌడ్**



**టేకుమట్ల నవంబర్ 23 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల మండలంలో ని సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీ సమాజం పట్ల తీవ్రమైన అన్యాయం జరిగిందని బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ నేరెళ్ల రామకృష్ణగౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో బీసీలకు 6 పంచాయతీ రిజర్వ్ చేయడం,ప్రభుత్వం బీసీ వర్గాల పట్ల చిన్న చూపు స్పష్టమైన మొండిచేయి అని ఆయన అన్నారు.గత 2018 ఎన్నికల్లో 9 పంచాయతీలు బీసీలకుకేటాయించగా, ఈసారిజీరోచూపించడం రోస్టర్ నియమాలకు,సామాజిక న్యాయానికి పూర్తిగా విరుద్ధమని చెప్పారు. అధికారులు రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లు అమలుచేశామని పేర్కొన్నా,బీసీలకు 6 స్థానాలు ఇవ్వడం వెనుక ఉన్న పక్షపాతపూరిత నిర్ణయం ఏమిటో ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కు బీసీ జేఏసీతో కలసి మెమోరాండంఅందజెస్తామని డాక్టర్ నేరెళ్ళ రామకృష్ణగౌడ్ తెలిపారు.టేకుమట్ల మండ లంలో బీసీ జనాభా శాతం గత రిజర్వేషన్ ఆధారంగా కనీసం 9 నుండి 15 గ్రామపంచాయతీలు బీసీలకు రిజర్వ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. బీసీలహక్కు లనుకాలరాస్తూ తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చెప్పారు.మండలంలోని బీసీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు ఈ రిజర్వేషన్లనువ్యతిరేకించాలన్నరూ. ఈ జాబితాను తక్షణమే సవరించి బీసీలకు న్యాయం చేయాలనీ ,లేనిపక్షంలో అధికార పార్టీ తగిన మూల్యంచెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# మానేరు చెక్ డ్యామ్ నాసిరకం ఉందా..? ఇసుక మాఫియా కుట్ర చేసిందా....?

**శంభునపల్లి చెక్ డాం కూల్చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, నవంబర్23(ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలం శంభునపల్లి మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా? ఇసుక మాఫియా కూల్చి వేసిందా ? అనే విషయంపై నిజాలను నిగ్గు తేల్చాలని కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి చెక్ డ్యామ్ పరిశీలించారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అట్టి వారిపై పిడి యాక్ట్ పెట్టాలన్నారు.. శంభునపల్లి – గుంపుల చెక్ డ్యామ్ ను గుర్తుతెలియని దుండగులు కూల్చిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి చెక్ డ్యాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభునపల్లి – గుంపుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభానికి ముందే కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అసలు చెక్ డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా , లేకపోతే సంఘవిద్రోహులు కూల్చి వేశారా అనే విషయంపై సమగ్ర విచారణ , దర్యాప్తు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్ తప్పిదం వల్ల చెక్ డ్యామ్ కూలితే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి , ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇసుక కోసం చెక్ డ్యాం బ్లాస్ట్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నందున ఇక్కడి ప్రాంతంలోని ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఇక్కడి ప్రాంతంలోని అనేక గ్రామాల వ్యవసాయం , పంటల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఆయా ప్రాంతాలలో వేల ఎకరాలకు అవసరమైన సాగునీటిసరఫరా నిలిచిపోయిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మానేరు చెక్ డ్యాం ను కూల్చాల్సిన అవసరం ఎవరికుంది..? కూల్చాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది ..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణం రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు, విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు చేపట్టి చెక్ డ్యామ్ ను పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని కొలకాని రాజు ,బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొన్నగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు

# సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** పుట్టపర్తి శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు, డోర్‌మ్యాట్లు పంపిణీ చేస్తూ సేవామూర్తి సాయిబాబా బోధనలను స్మరించుకున్నారు. కార్యక్రమానికి ముందు పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ప్రాంగణంలో గల వాసవి మాత ఆలయంలో సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు సమర్పించి భజనలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య భవన్ నుండి ద్విచక్రవాహనాల ర్యాలీగా పోలీస్ స్టేషన్ మీదుగా ప్రభుత్వాసుపత్రి వరకు భక్తులు, సంఘ సభ్యులు ఊరేగారు. లాలపల్లి వాస్తవ్యులు మరణించిన అల్లెంకి భూమయ్య–సుశీల జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ, “సాయిబాబా 100వ జయంతిని పురస్కరించుకొని సామాజిక సేవకు ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమాలను చేపట్టాం. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని కోరుకుంటాం” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 23 (ప్రజా జ్యోతి)** అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం వేములవాడ పట్టణంలోని ఇస్లాం నగర్ కు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు రాష్ట్రంలో 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు



200 కోట్లు ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని అన్ని వర్గాల వారికి భరోసా కల్పిస్తుందని అన్నారు..ఇస్లాం నగర్ ప్రజలు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు..నేటి నుండి వారి బాగోగులు కాంగ్రెస్ పార్టీ చూస్తున్నదని చెప్పారు..ప్రభుత్వం అందజేసే పథకాలకు ప్రజలకు చేరవేసేలా చూడాలని సూచించారు.త్వరలోనే ఇస్లాం నగర్ లో కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..పలు డ్రైనేజీ సీసీ రోడ్లు నిర్మాణం చేపడుతామని తెలిపారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు

# వన భోజనాల మహోత్సవంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**



వేములవాడ పట్టణంలో శ్రీ కేదారేశ్వర స్వామి వారి సన్నిధిలో నిర్వహించిన వన భోజనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని విప్ ప్రారంభించారు.

# సుల్తానాబాద్‌లో ఆర్ఎస్ఎస్ జన జాగరణ అభియాన్ ప్రారంభం



**సుల్తానాబాద్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో సుల్తానాబాద్ పట్టణంలో జన జాగరణ అభియాన్‌కు శుభారంభం జరిగింది. స్థానిక శ్రీ పెరుకగిద్ద హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమాన్ని నిర్వాహకులు అధికారికంగా ప్రారంభిం చారు.హిందూ సమాజాన్ని మరింత సంఘటితం చేయడం, అఖండ భారత్ సాధన దిశగా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ జన జాగరణ అభియాన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆదివారం రోజు పట్టణంలోని వివిధ వీధుల్లో ఇంటింటికీ గృహసంపర్కం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీధర్తో పాటు పలువురు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్శించిన ప్రతి నివాసంలో ప్రజలకు అభియాన్ ఉద్దేశాలు వివరించి మద్దతు కోరారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని

**సుల్తానాబాద్,నవంబర్ 23 (ప్రజాజ్యోతి):**



సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న శ్వేత శ్రీ 69వ రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలికల విభాగంలో పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలిపారు. ఇటీవల మెట్పెల్లి మండలం వెల్లుల్లలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు, ఈ నెల 23 నుంచి 25 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగనున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ శ్వేత శ్రీని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్, విద్యార్థిని పాల్గొన్నారు.

# సిరిసిల్ల డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నాగేంద్ర చారి

**సిరిసిల్ల టౌన్ నవంబర్ 23(ప్రజాజ్యోతి):**



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల సబ్ డివిజన్ డీఎస్పీ గా నాగేంద్ర చారి ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేములవాడ డిఎస్పి గా బాధ్యతల అనంతరం నిజామాబాద్ జిల్లా సిసిఎస్ డీఎస్పీగా పనిచేస్తున్న నాగేంద్ర చారి ని నిజామాబాద్ నుండి సిరిసిల్ల డీఎస్పీగా బదిలీ జరిగింది. ప్రభుత్వం ఇక్కడ పనిచేస్తున్న చంద్రశేఖర్ రెడ్డిని హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి అటాచ్ చేశారు. సిరిసిల్ల జిల్లా ప్రాంతంలో సబ్ ఇన్స్పెక్టర్ నుండి డీఎస్పీగా విధులు నిర్వహించారు. వేములవాడ డీఎస్పీగా పని చేస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్లిన నాగేంద్ర చారి మళ్ళీ తిరిగి సిరిసిల్ల డీఎస్పీగా నియమితులైనందున ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం గంభీరావుపేట ఎస్సైగా పనిచేసి మరో చోటుకు వెళ్లి 2012 సంవత్సరంలో సిరిసిల్ల సిఐగా వచ్చారు. అనంతరం 2022లో వేములవాడ డీఎస్పీగా విధులు నిర్వహించి సుమారు 12 నెలలు తర్వాత ట్రాన్స్ఫర్ అయ్యారు. సిరిసిల్ల డీఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించారు..

# సమస్యల పరిష్కారానికి ఆన్లైన్ సేవలు

## రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ




**గోదావరిఖని , నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**
రామగుండం కార్పొరేషన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్పొరేషన్ ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.ఇందుకోసం ప్రత్యేక మొబైల్ నంబర్లు వెబ్సైట్ ను నగర ప్రజలు కాల్ సెంటర్,ఆన్ లైన్ సదుపాయాలను ఉపయోగించుకోవాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.పారిశుద్ధ్యం,రోడ్లు,కాలువల సమస్యలు,నీటి సరఫరా,వీధి దీపాలు వెలగకపోవడం తదితర అన్ని మున్సిపల్ సేవలకు సంబందించి ప్రజలు కార్యాలయానికి వచ్చి ధరఖాస్తు సమర్పించవలసిన అవసరం లేకుండా కాల్ సెంటర్,ఆన్ లైన్ లో తమ ఫిర్యాదులను నమోదు చేయడంతో పాటు పరిష్కార స్థితిని కూడా తెలుసుకునే సౌలభ్యం ఉందని పేర్కొన్నారు.స్మార్ట్ ఫోన్ ఉన్న వారు ప్లే స్టోర్ నుండి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సిటిజెన్ బడ్డీ యాప్ డౌన్ లోడ్ చేసుకొని అందులో ఫిర్యాదు నమోదు చేయవచ్చుని,వెబ్ సైట్ %ట్ట్రజూజూ:// వస్త్రశీజఱఅఎఖు.ఱఅ% లోని గ్రీవెన్స్ పేజీలో కూడా తమ ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 14420 కు ఫోన్ చేయడం ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకునే సౌలభ్యం ఉందని,రామగుండం కార్పొరేషన్ కార్యాలయం లోని కాల్ సెంటర్ కు నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 18004257062,1800 4258 927 లకు లేదా 960 3666444,9392483959 మొబైల్ నంబర్ల కు ఫోన్ చేస్తే ఫిర్యాదు స్వీకరించి నమోదు చేసుకుంటామని వెల్లడించారు.ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన మున్సిపల్ సేవలను పొందాలని అమె కోరారు.

# ఘనంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**ముస్తాబాద్,నవంబర్ 23 (ప్రజాజ్యోతి):**
ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ప్రజా ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలకు పెద్దపీట వేస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేకంగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ?500కు గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా మహిళల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందుతోందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన పావలా వడ్డీ రుణ పథకాన్ని, గత ప్రభుత్వం నీరుగార్చినా, ప్రజా ప్రభుత్వం తిరిగి పునరుద్ధరిస్తూ ఇందిరా మహిళా శక్తి స్వశక్తి గ్రూపులకు నేరుగా జమచేసింది అని




అన్నారు.అదేవిధంగా మహిళా సంఘాలకు ఐకెపి సెంటర్లు, పెట్రోల్ పంపుల కేటాయింపులు చేస్తూ మహిళలను ఆర్థిక రంగంలో మరింత బలపరుస్తోందని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, జిల్లా నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఆబ్కారీశాఖ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక






**కరీంనగర్ క్రైం,నవంబర్ 23,ప్రజాజ్యోతి:**
జిల్లా ఆబ్కారీ శాఖ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు అదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా,కౌన్సిల్ ఎన్నికల అధికారి పరిశీలకుల పర్యవేక్షణలో సజావుగా జరిగాయి,సభ్యుల పూర్తి సహకారంతో ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా పూర్తయ్యింది,ఈ సందర్భంగా జిల్లా ఆబ్కారీ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైంది,ముఖ్య పదవులకు ఎన్నికైన వారు ప్రెసిడెంట్గా మిట్టపల్లి శ్రీనివాస్,ఎక్సైజ్ సీఐ, ఎల్లారెడ్డిపేట,జనరల్ సెక్రటరీగా కొంపెల్లి చిరంజీవి,ఎక్సైజ్ ఎస్సై, సుల్తానాబాద్,అసోసియేట్ ప్రెసిడెంట్ టి.రాజేందర్ ఎక్సైజ్ ఎస్సై, జగిత్యాల,వైస్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్ రావు ఎక్సైజ్ సీఐ, వేములవాడ,ట్రెజరర్ తమ్మిశెట్టి వినోద్ ఎక్సైజ్ ఎస్సై హుజురాబాద్, జాయింట్ సెక్రెటరీ,వై.సర్వేశర్ రావు ఎక్సైజ్ సీఐ జగిత్యాల, ఆర్గనైజింగ్ సెక్రటరీ, రవి ఎక్సైజ్ ఎస్సై వేములవాడ, ఈసీ మెంబర్స్ ఎస్. బాబా ఎక్సైజ్ సీఐ ,తిమ్మాపూర్, సిహెచ్.మంగమ్మ ఎక్సైజ్ సీఐ, రామగుండం,జమీల్ ఎక్సైజ్ ఎస్సై,ధర్మపురి,కె.పావని, ఎక్సైజ్ ఎస్సై, పెద్దపల్లి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఎన్నికల పరిశీలకులుగా హుజురాబాద్ ఎక్సైజ్ సీఐ టి. శ్రీనివాస్,కరీంనగర్ అర్బన్ సీఐ జి .రాము వ్యవహించారు,ఎన్నికలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు సంఘ అభ్యున్నతికై కృషి చేస్తామని పేర్కొన్నారు,సభ్యులు కొత్త నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు,ఎన్నికలు సుశాంతంగా ఏకాభిప్రాయంతో ముగియడంతో సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు,కొత్తగా ఎన్నికైన కమిటీ త్వరలో జిల్లా వ్యాప్త కార్యాచరణ ప్రణాళికను ప్రకటించనుంది.

# సిరిసిల్ల పట్టణం లోన్ రికవరీ ఏజెంట్ల ఆగడలు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 23 (ప్రజా జ్యోతి,)**
సిరిసిల్ల పట్టణంలో లోన్ రికవరీ ఏజెంట్ల దురుసు ప్రవర్తనతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో, గుర్తుతెలియని ఇద్దరు రికవరీ ఏజెంట్లు ఓ ఇంటికి చేరుకుని అక్కడ ఉన్న పెద్దాయనను బెదిరించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇంట్లో బాధ్యులు లేరని చెప్పినా, పెద్దాయనతో అవమానకరంగా మాట్లాడినట్లు తెలియవచ్చాయి సిరిసిల్ల, కరీంనగర్ కు చెందిన రికవరీ ఏజెంట్ల పై పోలీస్ స్టేషన్ లొ పిర్యాదు చేయగా పరిశీలించిన పోలీసుల ప్రకారం, ఆ వ్యక్తుల వద్ద లోన్ కంపెనీకి సంబంధించిన ఏ విధమైన ఐడీ కార్డులు కూడా లేవని తెలిపారు. అలాగే, రికవరీ ఏజెంట్లు ఇళ్లకు వెళ్లి బెదిరింపులు చేయడం చట్ట విరుద్ధం అని స్పష్టం చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న గంభరావుపేట ముదిరాజ్ సంఘ నాయకులు

**గంభీరావుపేట నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**



ఎల్లారెడ్డిపేట్ ముదిరాజ్ సంఘం మండల మాజీ అధ్యక్షులు దండు శ్రీనివాస్ కూతురు వివాహం తిమ్మాపూర్ లో ఆదివారం జరిగింది ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండలాధ్యక్షుడ శా త్రా భోజనలక్ష్మణ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు శివంది దేవేందర్ గంభీరావుపేట మండలం గౌరవ అధ్యక్షులు వీరబోయిన రమేష్ గంభీరావుపేట మండల కోశాధికారి తోక దేవదాస్ గంభీరావుపేట మండల సంయుక్త కార్యదర్శి రంగు దేవయ్య జజ్జరి రమేష్ అంజయ్య బాబు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సిరిసేడు లో జనజగరణ

**జమ్మికుంట, నవంబర్23 (ప్రజాజ్యోతి):**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందకుంట, సిరిసేడు ఉప మండలాలలో జనజగరణ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి స్టిక్కర్ అంటించి జనజగరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఖండా సహ కార్యవాహ ఎక్కటి రఘోత్తం రెడ్డి , సంపర్క ప్రముక్ సందిరి సారంగపాణి, ఇల్లందకుంట, సిరిసేడు ఉప మండల ప్రముఖులు వేణుగోపాల్, బాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఓదెలు,రమేష్, కొక్కుల దేవేందర్, ఉప్పు దుర్గయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**కోనరావుపేట: నవంబర్.23(ప్రజా జ్యోతి)**



కోనరావుపేట మండలం మంగళ్లపల్లె గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను ఆదివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాదవేని బాలరాజు సురేష్ బి శేఖర్ యు పరిశరములు వి శ్రీనివాస్ ఎస్ రెడ్డి ఎం మల్లేశం వివో అధ్యక్షులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గృహ సంపర్క అభియాన్‌లో పాల్గొందాం

### - ప్రతి ఇంటికి ఆర్ఎస్ఎస్.పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్..



**చిగురుమామిడి నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**
గత 100సంవత్సరాలుగ 'సమాజ పరివర్తన' అనే ఈ మహాయజ్ఞాన్ని,నిరంతరాయంగా కొనసాగిస్తోందని,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్,సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం,దేశం ముందుకు వచ్చే అన్ని సమస్యలు,సవాళ్ళకు పరిష్కారం కనుగొనడం,సమాజంలో శాశ్వత పరివర్తన తీసుకురావడం కోసం సమాజ వ్యవస్థలను కాలానుగుణంగా నిర్మించడం,ఇది సంఘకార్యములో మలిదశ,కానీ మన దేశం చాలా విశాలమైనదని పైడిపెల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఒకే సంస్థ ఇంత పెద్ద సమాజంలో శాశ్వత పరివర్తన తీసుకురాలేదని,దీనికై అందరూ తమ భేదాభిప్రాయాలు పక్కనబెట్టి కలసికట్టుగా పనిచేయాలన్నారు.సజ్జనశక్తి సంఘటితమై పరస్పర సమన్వయ సహకారాలను అందించుకోవాలన్నారు.మన పవిత్ర మాతృభూమిని మళ్ళీ "విశ్వగురు" స్థానంలో ప్రతిష్ఠించడానికి,యావత్ దేశం సన్నద్ధం కావాలన్నారు.మనమందరము మన మన శక్తియుక్తులను దీనికై ధారపోయాలని,మాతృమూర్తులు,సోదర సోదరీమణులందరూ ఈ జాతీయకార్యంలో తమ తమ ఆసక్తిని, సామర్థ్యాన్ని బట్టి సముచిత పాత్ర పోషించాలన్నారు.భారతమాత జగన్నాథ రథాన్ని లాగటానికి అందరూ తమ శక్తులను జతచేసి కలిసి నడవాలన్నారు.ఈ కార్యక్రమం ప్రతి ఇంటి నుండి ప్రారంభం కావాలనే లక్ష్యంతో గృహ సంపర్క అభియన్ ద్వారా దేశ వ్యాప్తంగా గడప గడపకు కరపత్రం తో పాటు డోర్ స్టిక్కర్ ఇవ్వాలని పెద్దలు కార్యాచరణ చేసారు.తదనుగుణంగా దేశ వ్యాప్తంగా గృహ సంపర్క్ అభియాన్ ప్రారంభం అయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సుందరగిరి ఉప మండల కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమం అనంతరం ప్రతి ఇంటికి కరపత్రం, డోర్ స్టిక్కర్ పంపిణి సుందరగిరి ఉప మండలంలో ఉన్న 5గ్రామాలు మిగితా పల్లెల్లో ప్రారంభం అయ్యిందన్నారు.ఇట్టి మహత్తరమైన కార్యంలో ప్రజలు,దేశ భక్తులు,హిందూ బంధువులు అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైడిపెల్లి శ్రీనివాస్,పెంద్యం కిసాన్,గిరావేణి పోచయ్య,కాశవేణి రమేష్,మేడబోయిన శరత్ బొల్లబత్తిని రాజు,దేవేందర్, బొల్లబత్తిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టులంతా ఏకం కావాలి

### వచ్చే నెల 26న శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని



**గోదావరిఖని , నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**
దేశంలో వంద సంవత్సరాలుగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో కార్మిక కుటుంబాల సమ్మేళనం నిర్వహించారు.కూనంనేని ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. మావోయిస్టులు ఆయుదాలను వదిలి జనజీవన స్రవంతి లోకి వచ్చి కమ్యూనిస్టుల పునరీకరణకు కృషి చేయాలని కోరారు.బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కాగార్ ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగారు పేరుతో వందలాది మందిని చంపుతున్న సుప్రీంకోర్టు సుమోటోగా కేసును స్వీకరించడం లేదని వాపోయారు.దేశంలో బడుగు బలహీన వర్గాలు,పేద ప్రజల అభ్యున్నతికి వంద సంవత్సరాలుగా పోరాడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు.సింగరేణిలో 1942లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ని ఏర్పాటు చేసి అనేక కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి పోరాటాలు నిర్వహించిందన్నారు.శేషగిరిరావు, మఖ్దూం మోహియోద్దీన్,సర్వదేవబట్ల రామనాథం,నల్లమల్ల గిరి ప్రసాద్,మనుబోతుల కొమరయ్య,విఠల్ రావు లాంటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు యూనియన్ ను స్థాపించి కార్మిక హక్కుల కోసం నిరంతరం కృషి చేశారన్నారు.యూనియన్ శ్రేణులంతా పార్టీలో మమేకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.గోదావరిఖనిలో వంద కుటుంబాలకు సన్మానం చేసి కమ్యూనిస్టు కుటుంబాలుగా తీర్చిదిద్దిన స్థానిక నేతలను ఆయన అభినందించారు.రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీని పారిశ్రామిక ప్రాంతంలో బలోపేతం చేయాలని,అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు ఏఐటియుసి మాత్రమే సాధించిందని,మరిన్ని కార్మికుల హక్కుల సాధన నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు.సిపిఐ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు దేశ వ్యాప్తంగానే కాకుండా 42 దేశాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు.ఎన్నడు లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలు ఈ సమ్మేళనంలో పాల్గొనడాన్ని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అర్జీవన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాష్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,నాయకులు గౌతం గోవర్ధన్,కె.కనక రాజు,కన్నం లక్ష్మి నారాయణ, రాజారత్నం,రమేశ్,రంగు శ్రీను,ఓదెమ్మ,ఆసాల రమ,విజయలక్ష్మి,ప్రీతం,సూర్య,ఎం.ఎ.గౌస్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చొప్పదండి, నవంబర్ 23(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం మంగళపెల్లి గ్రామంలో కర్షక సొసైటీ చైర్మన్ ఏవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు వెల్మ బాలకృష్ణారెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు బడుగు లత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సిటీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ

**కరీంనగర్ టౌన్, నవంబర్ 23( ప్రజాజ్యోతి)**



కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వైద్యుల అంజన్ కుమార్ కాంగ్రెస్ అధిష్టానం నియమించిన సందర్భంగా కరీంనగర్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ కార్పోరేటర్ పడిశెట్టి భూమయ్య( టెల భూమయ్య) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైద్యుల అంజన్ కుమార్ ను ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పడిశెట్టి భూమయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కష్టపడే ప్రతి కార్యకర్తకు పదవి ఇస్తారని ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ బత్తిని కన్నయ్య గౌడ్, వీర దేవేందర్ పటేల్, అనిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిసిసి అధ్యక్షునికి శుభాకాంక్షల వెల్లువ

**కరీంనగర్ టౌన్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ఆదివారం జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు నూనె గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్, కోల ప్రభాకర్, బైరిశెట్టి సంపత్, కుంభాల రాజకుమార్, దొంతి గోపి తదితరులు ఉన్నారు.

## కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కొనరావుపేట: నవంబర్.23(ప్రజా జ్యోతి)**



ఆటో డ్రైవర్లకు అండగా ఉండేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇన్సూరెన్స్ చేయించడంపై ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు కొనరావుపేట మండల కేంద్రంలో కేటీఆర్ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు ఇప్పటికే ఉచిత బస్సుతో నష్టపోయి గిరాకీలు లేక ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కొనరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్యాల దేవయ్య సెక్స్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి బొల్లి రామ్మోహన్ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ మాజీ సర్పంచ్ లు గోపు పరశురాములు కెంద గంగాధర్ నాయకులు కాశి వేణి మహేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు